# INTERNATIONAL MOTHER'S LANGUAGE DAY CELEBRATIONS ON 22-2-22

International Mother Language Day, is a worldwide annual observance held on 21 February to promote awareness of linguistic and cultural diversity and to promote multilingualism. First announced by UNESCO on 17 November 1999,[1] it was formally recognized by the United Nations General Assembly with the adoption of UN resolution 56/262[2] in 2002.



## మాతృభాష ను ఆదరించాలి

**పరకాల ప్రభుత్వ డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్ . ఇందిరాదేవి**

పరకాల, ఫిబ్రవరి 22: మాతృభాష ను మార్చిపోవద్దని, ప్రతి ఒక్కరూ ఆదరించాలని పరకాల ప్రభుత్వ డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్. ఇందిరాదేవి అన్నారు. అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవం సందర్భంగా పరకాల ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో తెలుగు, ఆంగ్ల విభాగాల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్. ఇందిరా దేవి మాట్లాడుతూ దేశ భాషల్లో తెలుగు భాష ఎంతో గొప్పదన్నారు. మన మాతృ భాషను పరి రక్షించుకోవడానికి ప్రతిన తీసుకోవాలన్నారు. మాతృ భాషలో విద్యాబోధన జరగడం అనేది న్యూ ఎడ్యూకేషన్ పాలసీ 2020 లో ప్రభుత్వాలు చేర్చడం అనేది చాలా సంతోషించవలసిన విషయమన్నారు. కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు అశోక్ మోరె, గజవెల్లి ఈశ్వర్, ఆంగ్ల విభాగ అధ్యాపకులు డాక్టర్ ఎం . నవీన్ , వైస్ ప్రిన్సిపాల్ కుమారస్వామి, ఆకడమిక్ కో ఆర్డినేటర్ రాజయ్య, ఇతర అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు .

